నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# మెదక్

శనివారం 7 అక్టోబర్ 2023
SATURDAY, OCTOBER 7, 2023

MEDAK

పేజీలు : 12
PAGES


## బీఆర్ఎస్‌లోకి ‘కంఠారెడ్డి’

మెదక్ మాజీ డీసీసీ అధ్యక్షుడు కంఠారెడ్డి తిరుపతిరెడ్డి శుక్రవారం బీఆర్ఎస్‌లో చేరారు. ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి, మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతాలక్ష్మారెడ్డితో కలిసి హైదరాబాద్‌కు వెళ్లిన ఆయన మంత్రి కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. తిరుపతిరెడ్డితో పాటు ఆయన అనుచరులు పెద్ద ఎత్తున పార్టీలో చేరారు.



మంత్రి కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరుతున్న కంఠారెడ్డి తిరుపతిరెడ్డి

# డబుల్ జోష్

- హోతి(కే)లో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు సిద్ధం
- రూ. 34.98 కోట్లతో 666 ఇండ్ల నిర్మాణం
- రూ. 25 కోట్లతో మౌలిక సదుపాయాలు
- గృహప్రవేశాలు చేయించేందుకు భారీగా ఏర్పాట్లు
- నేడు లబ్ధిదారులకు ఇండ్ల పట్టాలు అందజేయనున్న మంత్రి హరీశ్‌రావు
- మున్సిపాలిటీలో రూ. 30 కోట్ల పనులకు శంకుస్థాపనలు
- 3వేల మందికి గృహలక్ష్మి మంజూరు పత్రాలు పంపిణీ
- బాగారెడ్డి స్టేడియంలో భారీ బహిరంగ సభ
- ఝరాసంగం, కోహీర్‌లలో పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం
- పెద్ద ఎత్తున జనసమీకరణకు బీఆర్ఎస్ శ్రేణుల కసరత్తు



**బీఆర్ఎస్ ప్రభుత్వం రూ. కోట్లతో** నిర్మిస్తున్న డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లతో పేదల సొంతింటి కల సాకారమవుతున్నది. జహీరాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని హోతి(కే) శివారులో నిర్మించిన 666 ఇండ్లు ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్నాయి. వీటి నిర్మాణానికి సర్కారు రూ. 34.98 కోట్లు ఖర్చు చేయగా, మౌలిక సదుపాయాలు కల్పించేందుకు రూ. 25 కోట్లు వెచ్చించింది. నేడు జహీరాబాద్ నియోజకవర్గంలో పర్యటించనున్న ఆర్థిక,వైద్యారోగ్యశాఖల మంత్రి హరీశ్‌రావు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ప్రారంభించి, లబ్ధిదారులకు ఇండ్ల పట్టాలు అందజేయనున్నారు. మూడువేల మందికి గృహలక్ష్మి మంజూరు పత్రాలు పంపిణీ చేస్తారు. పట్టణంలోని బాగారెడ్డి స్టేడియంలో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నారు. అనంతరం మున్సిపాలిటీలో రూ.30 కోట్లతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేస్తారు.

- జహీరాబాద్, అక్టోబర్ 6

మధ్యపేజీల్లో...



జహీరాబాద్‌లో హోతి(కే) ప్రారంభానికి సిద్ధమైన డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు



సంగారెడ్డిలో అల్పాహారం వడ్డిస్తున్న చేనేత అభివృద్ధి సంస్థ చైర్మన్ చింతా ప్రభాకర్, కలెక్టర్ శరత్ తదితరులు

# అల్పాహారం అదుర్స్

## పండుగలా ప్రారంభమైన ‘సీఎం అల్పాహారం’

- మొదటి రోజు రుచికరమైన బ్రేక్‌ఫాస్ట్
- ఎంతో ఇష్టంగా తిన్న విద్యార్థులు
- స్వయంగా వడ్డించిన ఎమ్మెల్యేలు, అధికారులు, ప్రజాప్రతినిధులు
- రోజుకో టిఫిన్‌తో పస్తులు దూరం
- చిన్నారుల్లో పోషకాహార సమస్యకు చెక్
- మెరుగైన ఆరోగ్యానికి సర్కారు భరోసా
- మెదక్ జిల్లాలో రెండు పాఠశాలల్లో షురూ
- సంగారెడ్డి జిల్లాలో ఐదు బడుల్లో శ్రీకారం
- విద్యార్థులు, తల్లిదండ్రుల రాకతో పండుగ వాతావరణం
- సీఎం కేసీఆర్ నిర్ణయంపై హర్షాతిరేకాలు

**ప్రభుత్వ బడుల్లో విద్యనభ్యసించే విద్యార్థులు** పస్తులుండొద్దనే ఉద్దేశంతో సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సీఎం అల్పాహారం పథకం శుక్రవారం మెదక్, సంగారెడ్డి జిల్లాల్లో పండుగలా ప్రారంభమైంది. మొదటి రోజు ఎమ్మెల్యేలు, అధికారులు, ప్రజాప్రతినిధులు కార్యక్రమాల్లో పాల్గొని విద్యార్థులకు స్వయంగా టిఫిన్ వడ్డించి వారితో కలిసి తిన్నారు. మెదక్ జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి, కలెక్టర్ రాజర్షిషా, శివ్వంపేటలో ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతా లక్ష్మారెడ్డి, సంగారెడ్డి జిల్లా కేంద్రంలో టీఎస్‌హెచ్‌డీసీ చైర్మన్ చింతాప్రభాకర్‌తో కలిసి కలెక్టర్ శరత్‌కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్కారు బడుల బలోపేతానికి సీఎం కేసీఆర్ పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తున్నారన్నారు. ‘మన ఊరు-మన బడి’ ద్వారా కార్పొరేట్ స్థాయి సౌకర్యాలు కల్పిస్తూ నాణ్యమైన విద్యనందించేందుకు కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నిర్ణయంతో విద్యార్థుల ఆకలిబాధలు తీరాయన్నారు. ఉదయం బ్రేక్‌ఫాస్ట్‌తో శక్తి వస్తుందని, చదువుపై ఏకాగ్రత పెరగడంతో పాటు పోషకాహార సమస్య పరిష్కారమవుతుందన్నారు. ప్రతి ఒక్కరూ తమ పిల్లలను ప్రభుత్వ బడుల్లో చేర్పించాలని పిలుపునిచ్చారు.

- సంగారెడ్డి/ మెదక్ న్యూస్‌నెట్‌వర్క్, అక్టోబర్ 6



మెదక్‌లో విద్యార్థులతో కలిసి అల్పాహారం తింటున్న ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి, మెదక్ కలెక్టర్ రాజర్షి షా

-లోపలి పేజీల్లో..



బతుకమ్మ చీరలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

## గ్రామాలకు మహర్దశ

- నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశాం
- పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి
- ఇంద్రేశంలో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు
- మహిళలకు బతుకమ్మ చీరలు పంపిణీ

2

## కులవృత్తులకు పూర్వవైభవం

- బీసీబంధుతో ఆర్థికంగా ఎదగాలి
- రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతాలక్ష్మారెడ్డి, ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, కలెక్టర్ రాజర్షి షా
- నర్సాపూర్‌లో 468 మంది లబ్ధిదారులకు చెక్కులు అందజేత

8



బీసీబంధు చెక్కు పంపిణీ చేస్తున్న మహిళా కమిషన్ చైర్‌పర్సన్, ఎమ్మెల్యే